

మెదడుకు.. మేతలు?

# కరెంట్ మీటర్

**1** వయోవృద్ధుల సంక్షేమం కోసం భారతదేశంలోనే తొలిసారిగా ఓ రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటుకు చట్టం రూపొందించింది. ఆ రాష్ట్రం ఏది?

**2** ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సాహితీవేత్తకు 59వ జ్ఞానపీఠ పురస్కారం ప్రకటించారు. ఆ రాష్ట్రం నుంచి తొలిసారిగా ప్రతిష్ఠాత్మక సాహితీ పురస్కారం దక్కించుకున్న ఆ సాహితీవేత్త ఎవరు?

**3** 2025 సంవత్సరానికి గాను 'ప్రపంచ ఆనందమయ నివేదిక'లో ఐరోపా దేశం ఫిన్‌లాండ్ వరసగా ఎనిమిదో సారి తొలి స్థానం దక్కించుకున్నది. మొత్తం 147 దేశాల జాబితాలో భారత్ స్థానం ఎంత?

**4** కేరళకు చెందిన పీటర్ లేను అనే రైతు పొట్టి రకం మేకల పెంపకానికి ప్రసిద్ధి చెందాడు. అతని దగ్గర ఉన్న ఓ బుజ్జిమేక ప్రపంచంలోనే అతి చిన్నదిగా గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకున్నది. దాని పేరేంటి?

**5** అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం (ఐఓసీ) అధ్యక్ష స్థానానికి ఇటీవల ఎన్నికలు జరిగాయి. వీటిలో జింబాబ్వేకు చెందిన ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత విజయం సాధించారు. అలా ఐఓసీకి తొలి మహిళా సారథిగా వార్తల్లో నిలిచారు. ఆమె ఎవరు?

**6** ఆర్ట్స్, హ్యుమానిటీస్, సామాజిక శాస్త్రాల్లో హోల్బర్గ్ ప్రైజ్‌ను నోబెల్‌కు సమానంగా పరిగణిస్తారు. 2025 ఏడాదికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం ఓ భారతీయ పండితురాలు గెలుచుకున్నారు. ఆమె ఎవరు?

**7** చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాలకు ఐక్యరాజ్య సమితి విద్య వైజ్ఞానిక సాంస్కృతిక మండలి (యునెస్కో) గుర్తింపు ఉంటే ప్రపంచవ్యాప్తంగా పేరు వస్తుంది. ఇటీవల తెలంగాణకు చెందిన ఓ ప్రదేశానికి యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు దక్కింది. అది ఏది?

**8** భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఓ పానీయాన్ని అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఈడీఏ) అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రవేశ పెట్టనున్నది. ఆ పానీయం ఏది?

**9** బాక్సింగ్ బరిలో ఎదురులేని మొనగాడు, రెండుసార్లు ప్రపంచ హెవీ వెయిట్ చాంపియన్‌షిప్ విజేత మార్చి 21న మరణించాడు. అమెరికాకు చెందిన ఆ బాక్సర్ పేరేంటి?

**10** స్పెయిన్‌లోని ఓ నగరంలో ఇటీవల డ్రైవర్ లేకుండా తిరిగే బస్సును ప్రవేశ పెట్టారు. ఫ్రాన్సుకు చెందిన కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ రూపొందించిన ఈ బస్సు ప్రయాణం ఏ నగరంలో మొదలైంది?





## జవాబులు

1. కేరళ
2. వినోద్ కుమార్ శుక్లా (88)
3. 118
4. కరుంబి (ఎత్తు 1 అడుగు 3 అంగుళాలు)
5. క్రిస్టీ కోవెంట్రీ
6. గాయత్రి చక్రవర్తి (82)
7. నారాయణపేట జిల్లాలోని మూడు మాల్ నిలువు రాళ్లు
8. గోలీ సోడా (గోలీ పాప్ సోడా పేరుతో గ్లోబల్ మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నారు.)
9. జార్జ్ ఫోర్‌మాన్ (76)
10. బార్సెలోనా